www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 13 డిసెంబర్ 2023
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

'నాడు-నేడు'తో పాఠశాలల అభివృద్ధి

ప్రజాశక్తి-మామిడికుదురు

నాడు-నేడు నిధుల ద్వారాప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి దీటుగా అభివృద్ధి చేశామని ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. మొగలికుదురు, పాశర్లపూడి హైస్కూల్లో మంగళవారం జగనన్న గోరు ముద్ద ద్వారా మంజూరైన వంట పాత్రలు మధ్యాహ్న భోజన నిర్వాహకులకు అందజేశారు. అనంతరం మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఇఒ ఎస్‌వివిఎస్. లక్ష్మీ నారాయణ, ఎంఇఒ-2 మోకా వెంకటసుబ్బారావు, హెచ్‌ఎం పివిఎస్.చక్రవర్తి, కడి శ్రీనివాస్, కుసుమ శ్రీధర్, కొమ్ముల రాము పాల్గొన్నారు.

మొగలికుదురు హైస్కూల్లో వంటపాత్రల పంపిణీ

సమస్యలపై అంగన్‌వాడీల సమరం

- డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు
- పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు

తమ డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు మంగళవారం నుంచి సమ్మెను ప్రారంభించారు. సమ్మెలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు పాల్గొని తమ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. సమ్మెకు ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

అమలాపురం ఐసిడిఎస్ ఆఫీసు వద్ద మంగళవారం అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్స్, మినీ వర్కర్స్ సమ్మె దీక్ష శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మె చేయడానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. అంగన్‌వాడీ సమస్యలపై పలుమార్లు నిరసన కార్యక్రమాలు, చలో విజయవాడ కార్యక్రమం చేపట్టారన్నారు. 76 గంటల దీక్ష చేశారన్నారు.. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో సోమవారం జరిగిన చర్చలు విఫలం అవడంతో రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్నారన్నారు. సెంటర్లకు తాళాలు వేసి ప్రాజెక్టు పరిధిలో దీక్ష శిబిరాలు పెట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్నారు. వీరి పోరాటానికి ప్రజాసంఘాలుగా మేము మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. తక్షణం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ హాజరై మద్దతుని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు కె.బేబీగంగారత్నం, ఎం.విజయ, జిల్లా ట్రెజరర్ పి.అమూల్య, ప్రాజెక్ట్ నాయకులు రత్నకుమారి, రుక్మిణి, విజయ, జి.దైవకృప తదితరులు నాయకత్వం వహించారు. అంగన్‌వాడీలు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. **రామచంద్రపురం** అపరిష్కృతంగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్ల సమస్యల పరిష్కరించాలంటూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రామచంద్రపురం నియోజకవర్గంలో అంగన్‌వాడీ వర్కర్లు హెల్పర్లు మంగళవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా టెంట్లు వేసుకుని రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి లోకల్ బలరాం మాట్లాడుతూ ఎప్పటినుంచో పరిష్కారం కానీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని నియోజకవర్గం లోని సుమారు 500 మంది అంగన్వాడి వర్కర్లు సమ్మెలో పాల్గొన్నారని వివరించారు. కార్యదర్శి కె.కృష్ణ వేణి మాట్లాడుతూ ప్రభుత్వం చర్చల పేరుతో 11న యూనియన్స్ సభ్యులను పిలిచి చివరికి మొండి చెయ్యి చూపించారని ఈనెల 8 నుండి చేయాల్సిన రిలే నిరాహార దీక్షలను తుపాను కారణంగా వాయిదా వేయడం జరిగిందని తుపాను ప్రాంతాల్లో బాధితులకు అంగన్‌వాడీ సెంటర్లలో భోజనాలు వండి పెట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలని లేకుంటే ఉద్యమం మరింత ఉధృతం చేసి కలెక్టరేట్లను ముట్టడిస్తామని ఆమె హెచ్చరించారు. **ముమ్మిడివరం** సమ్మెకు సిఐటియు జన విజ్ఞాన వేదిక మద్దతు తెలిపాయి. అంగన్ వాడీల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని సిఐటియు, జన విజ్ఞాన వేదిక సంఘాలు డిమాండ్ చేశాయి. ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలం కావడంతో మంగళ వారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఐసిడిఎస్ కార్యాలయాల వద్ద విధులు బహిష్కరించి నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చాయి. దీనిలో భాగంగా ముమ్మిడివరం ప్రాజెక్టు కార్యాలయం అవరణ లో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ఎస్.దుర్గా మహేశ్వరి ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెను యు టి ఎఫ్ సీనియర్ నాయకుడు, జెజెవి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవివి సత్యనారాయణ ప్రారంభించారు సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గా ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు పాము బాలయ్య మాట్లాడారు. సమ్మె ప్రాంగణాన్ని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు జనిపల్లి సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు జగడం నాగేశ్వర రావు సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఎం.జయలక్ష్మి, మాజీ కార్యదర్శి కె.వెంకట లక్ష్మి, మంగాయమ్మ, శ్రీదేవి, బేబీ రాణి, విజయ సుబ్బలక్ష్మి, అంజనీ దేవి, జి.విజయ ధనలక్ష్మి, తలుపులమ్మ సత్యవతి, అనంత రమాదేవి లతో పాటు సుమారు 500 మంది అంగన్ వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు. **మండపేట** స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడీ కార్యకర్తలు మంగళవారం చేపట్టిన సమ్మెను అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా తెలంగాణ కంటే ఎక్కువ వేతనం ఇస్తానన్న సిఎం జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. సమ్మెకు ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, హోమియో వైద్యులు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ చల్లా రవికుమార్, యుటిఎఫ్, సి ఐ టి యు నాయకులు సురేంద్ర కుమార్, బలరాం తదితరులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మండపేట ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.బేబి, ఆదిలక్ష్మి, సిహెచ్.రాణి, మంగాదేవి, జానకి, అనంత, దేవకి, దుర్గా, వజ్రం, కుమారి, నాగలక్ష్మి, కమల తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం సిడిపిఒ కార్యాలయం వద్ద ప్రసంగిస్తున్న కారెం వెంకటేశ్వరరావు

మండపేటలో మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల సమ్మెలో పాల్గొన్న కృష్ణవేణి

ముమ్మిడివరంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు

రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల రిలేనిరాహార దీక్షలు

ప్రత్యేక ఓటరు జాబితాపై అవగాహన

ప్రజాశక్తి-అమలాపురం

ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలకు నియమింపబడిన ఎన్నికల నమోదు అధికారులు, ప్రత్యేక ఓటరు జాబితా సంక్షిప్త సవరణ సాంకేతిక అంశాల్లో ఎట్టి సందేహాలను నివృత్తి చేసుకుంటూ అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు పేర్కొన్నారు. మంగళ వారం అమరావతి నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయ సాంకేతిక అధికారి మల్లి కార్జునరావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన ఓటరు నమోదు అధికారులకు శిక్షణ ఇస్తూ జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియలో ఉత్పన్నమైన సాంకేతిక సమస్యలను నివృత్తి చేశారు. ఫొటో సిమ్మిలర్ ఎంట్రీస్ డెమో గ్రాఫికల్ సిమ్మిలర్ ఎంట్రీస్, బిఎల్ఒ, ఎఆర్ఒ, విఆర్ఒ లాగిన్ సమస్యలు సాఫ్ట్‌వేర్ సమస్యలు సాంకేతిక అధికారి నివృత్తి చేశా రన్నారు. దోషరహిత ఓటర్ జాబితా సవరణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి సూచించారు.

వివిధ పోటీల్లో విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

ఘనంగా వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి-మండపేట

కొత్తపేట గౌతమినగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో భవిత కేంద్రం వద్ద మండల పరిషత్ అధ్యక్షుడు మార్గాని గంగాధరరావు అధ్యక్షతన మంగళవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ గొల్లపల్లి డేవిడ్ పాల్గొని మాట్లాడుతూ వికలాంగుల విద్యార్థులను తల్లిదండ్రులు ప్రతి రోజు వారిని 'భవితకేంద్రం' కు తీసుకుని రావాలని, సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వికలాంగ విద్యార్థులు అందరితో సమానంగా పోటీ పడలా సహకరించాలని సూచించారు. గంగాధర రావు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల పిల్లలను వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారి మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. మండల విద్యా శాఖాధికారి-2 కె.లీలావతి మాట్లాడుతూ మేనరిక వివాహాలను తగ్గించడం ద్వారా వికలాంగుల సంఖ్య పెరగకుండా చూడ వచ్చునని, వికలాంగులను మన తోటి వారిగా సమానంగా చూడాలని ఐఇఆర్‌టి కె వెంకటేశ్వరరావు వికలాంగుల విద్యార్థులకు భవిత కేంద్రం ద్వారా అందించే సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం అందించిన ట్రైసైకిళ్ళు, సిపి ఛైర్స్, వీల్ ఛైర్స్ విద్యార్థులకు అందించారు. జిల్లా స్థాయి వికలాంగుల ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్, బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మూసి జయలక్ష్మి, వార్డు మెంబర్ పిల్లి శ్రీలక్ష్మి, కొప్పిశెట్టి శేఖర్, లక్ష్మి కుమారి, కడలి సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న లయన్స్ క్లబ్ సభ్యులు

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పలువురు అన్నారు. వన్నె చింతలపూడి గరువు అల్లూరి సీతారామరాజు విగ్రహం ఎదురుగా లయన్ రాంబాబు మామిడి తోటలో లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 316బి రీజియన్-1, జోన్-1 ఛైర్పర్సన్ లయన్ జంపన సుమన్ వర్మ అధ్యక్షతన సమన్విత జోన్ సామాజిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా అమలాపురం జోన్ లో గల అన్ని లయన్స్ క్లబ్ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని ఉత్సాహంగా గడిపారు. విచ్చేసిన అతిధులను, క్లబ్ సభ్యులను సుమన్ వర్మ సన్మానం చేశారు. అనంతరం జోన్ ఛైర్పర్సన్ పరిధిలో గల క్లబ్స్ కి వారు చేసిన సేవా కార్యక్రమాలకి జోన్ సోషల్ అవార్డ్స్ అందజేశారు. జోన్ సోషల్ కార్యక్రమం దిగ్విజయంగా చేసినందుకు గాను అందరూ సుమన్ వర్మ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్ అనిల్ కుమార్ జైన్, లయన్ డాక్టర్ పిఎస్.శర్మ, జోన్‌లోని క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సిఎం జగన్ లక్ష్యం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ప్రజా సంక్షేమమే సిఎం జగన్ లక్ష్యమని పేరూరు సర్పంచ్ దాసరి అరుణ అన్నారు. అమలాపురం మండలం పేరూరు గ్రామం లో సచివాలయం-4 లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ దాసరి అరుణ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ఉన్న మొత్తం కుటుంబాలు 5223లో సంక్షేమ పథకాలు లబ్ధి పొందిన 1365 కుటుంబాలకు డిబిటి, నాన్ డిబిటి ద్వారా మొత్తం రూ.26,23,24,001 లబ్ధి పొందారన్నారు. ఇంత సంతృప్తికరమైన పరిపాలన అందించింది సిఎం జగన్ మాత్రమేనని, ఆంధ్రప్రదేశ్ కి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని, దానికి మీరందరూ సహకరించాలని కోరారు. అనంతరం లబ్ధిదారుల సంక్షేమం బోర్డు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కూడుపూడి సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు చోళ్లంగి సుబ్బురామ్, దొంగ ఆంజనేయులు, వాసంశెట్టి శ్రీనివాస్, వార్డ్ సభ్యులు కట్టా పద్మావతి శ్రీనివాస్,వాసంశెట్టి ప్రసాద్, అప్పారి లక్ష్మీనారాయణ, వైస్సార్సీపీ నాయకులు వాసంశెట్టి సత్తిరాజు, కాసర రామకష్ణ, ఇఒపిఆర్‌డి మల్లి కార్జునరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఇంఛార్జి కార్యదర్శి శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పేరూరు సచివాలయం-4లో సంక్షేమ బోర్డును ప్రదర్శిస్తున్న సర్పంచ్ తదితరులు

సేవతో సంతృప్తి: రమణారావు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

తాను సంపాదించిన సంపాదనలో కొంత సామాజిక సేవకు ఖర్చు చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉందని గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్, అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు కుంచే రమణారావు అన్నారు. చల్లపల్లి పంచాయతీ జగ్గరాజు పేటలోని ఆయన స్వగృహంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రమణారావు మాట్లాడారు. గుడ్ సీడ్ ఫౌండేషన్ మూడో వార్షికోత్సవాన్ని ఈనెల 15న జగ్గరాజుపేటలో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆరోజు రక్తదాన శిబిరాలతో పాటు పేద మహిళలకు కుట్టు మిషన్లు వికలాంగులకు ట్రై సైకిళ్ల వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విద్య, వైద్యానికి తమ ఫౌండేషన్ అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎంతోమందికి సాయం అందించామన్నారు. పేదరికం వల్ల ప్రతిభ ఉన్న విద్యార్థులు విద్యలోనూ క్రీడల్లోనూ రాణించలేకపోతున్నారని అటువంటి విద్యార్థులకు ఆర్థికంగా ప్రోత్సహం అందించామన్నారు. కరోనా కష్టకాలంలో తమ ఫౌండేషన్ ద్వారా వేలాది పేద కుటుంబాలకు సాయం అందించామన్నారు గుడ్ సీడ్ ఫౌండేషన్ ద్వారా రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు అందిస్తామన్నారు. వైసిపి ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. వైసిపి బలోపేతానికి పాటు పడుతున్న తనను పార్టీ అధిష్టానం గుర్తించి ఏ బాధ్యతలు అప్పగించినా చేసేందుకు సిద్ధం గా ఉన్నానని అన్నారు. సమావేశంలో సామాజిక వేత్త పచ్చిమాల బాబ్జి, గ్రామ పెద్దలు పులిదిండి సత్యనారాయణమూర్తి, నేరేడుమిల్లి శ్రీనివాసరావు, మోకా సూరిబాబు, ఫౌండేషన్ సభ్యులు గంటా లక్ష్మి ప్రసాద్, ఎం.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న 'గుడ్‌సీడ్' ఫౌండర్ రమణారావు

దాతకు స్వామి వారి చిత్రపటం అందిసున్న దృశ్యం

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ స్వామి శాశ్వత నిత్యాన్నదాననిధికి దాత మంగళవారం విరాళం ఇచ్చారు. కొత్తపేట మండలం వానపల్లి వాసులు దూనబోయిన పల్లయ్య జాపకార్థం ప్రతి ఏటా ఏప్రిల్ 2న అన్నదానం జరిపించేందుకు కుటుంబ సభ్యులు సూర్యనారాయణ, నాగ సుబ్బలక్ష్మీ దంపతులు మంగళవారం రూ.10వేలు విరాళం ఇచ్చినట్లు సహాయ కమిషనర్ గ్రంధి మాధవి తెలిపారు. దాత దంపతులకు ఛైర్మన్ చిట్టూరి రామకష్ణ మరియు సభ్యులు స్వామి వారి చిత్ర పటం, ప్రసాదం అందచేశారు.

ఆత్మీయ మహాసభ విజయవంతం

ప్రజాశక్తి-అమలాపురం

పట్టణంలో కొంకా పల్లి సత్తెమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 11న జరిగిన మాదిగ, మాదిగ ఉపకులాల రాజకీయ ఆత్మీయ మహాసభ విజయవంతమైందని ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ ఆత్మీయ మహాసభ విచ్చేసిన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలం సురేష్ కి, బాపట్ల ఎంపీ నందిగం సురేష్ కి, లిడ్కాప్ ఛైర్మన్ కాకుమాను రాజశేఖర్ తదితర ప్రముఖులకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్ని మండలాల మాదిగ నాయకులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు, పోలీసుశాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎకరానికి రూ.30 వేల ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి

దెబ్బతిన్న వరిపొలాలు, తడిచిన ధాన్యాన్ని పరిశీలించిన టిడిపి, జనసేన రైతు కమిటీ బృందం

ప్రజాశక్తి-మామిడికుదురు

మిచౌంగ్ తుపాను కారణంగా కురిసన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30వేలు ఇన్ పుట్ సబ్సిడి అందించి ఆదుకోవాలని టిడిపి, జనసేన రైతు కమిటీ బృందం డిమాండ్ చేసింది. శాసనమండలి డిప్యూటీ మాజీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ మంత్రి గొల్ల పల్లి సూర్యారావు, పరిశీలకులు రామమోహనరావు, సుభాని, నామన రాంబాబు, జనసేననాయకుడు మద్ద చంటిలతో రైతు కమిటీ బందం, మండల టిడిపి, జనసేన అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, జె.శ్రీనివాసరాజా ఆధ్వర్యములో రైతులతో కలిచి మంగళవారం మామిడికుదురు, పాశర్లపూడి, నగరం, పెదపట్నం ఈదరాడ తదితర గ్రామాలలో పర్యటించి తుపానుకు దెబ్బతిన్న వరి చేలు పరిశీలించారు. అనంతరం పంటవివరాలు రైతులను అడిగి తెలుసుకున్నారు. నూరు శాతం బీమా అమలు చేయాలని, నూరు శాతం సబ్సిడి విత్తనాలు అందచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాతావరణ శాఖ ముందుగా తుపాను ముప్పు ఉందని తెలిపినప్పటికి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందినదని విమర్శించారు. పర్యటనలో బోనం బాబు, మద్దాల నాగరాజు, మాజీ ఎంపిపి డివివి.సత్యనారాయణ, జనసేన నాయకులు కె. జంగమయ్య, కె. నర్సింహరావు, తదితరులు పాల్గొన్నారు.

రంగు మారిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న టిడిపి, జనసేన రైతు కమిటీ బృందం

150 మందికి దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-కొత్తపేట

స్వామి వివేకానంద ఆశ్రమం యోగా గురువు ఆయుర్వేదం ఫిజియో థెరపీ వైద్యులు ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పా టుచేసిన దుప్ప ట్లను, అనాథలకు, వృద్ధులకు మంగ ళవారం అందజేశారు. 150 దుప్పట్లను అనాథలకు, వృద్ధులకు, చెట్ల కింద ఆశ్రయం ఉంటున్న వారికి కొత్తపేట ఎస్ఐ జ్వాల సాగర్ చేతుల మీదుగా కొత్తపేట, పలివెల, అవిడి, వానపల్లి, మందపల్లి గ్రామాలో అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ చేస్తున్న సేవలను ఎస్ఐ అభినందించారు

పంపిణీ చేస్తున్న ఎస్ఐ జ్వాలా సాగర్

నానుతున్న వరి పంటను పరిశీలిస్తున్న సిబ్బంది

తుపాను నష్టం అంచనా

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మిచౌంగ్ తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు మండలం గ్రామాల్లో నేలకొరిగిన వరి పంట ఎంత మేరా నష్టం వాటిలిందని వ్యవసాయ శాఖ సిబ్బంది అంచనా వేస్తున్నారు. మంగళవారం పంట పొలాలకు వెళ్లి నీటిలో కుళ్లిన వరి పంటను పరిశీలించి రైతుకు ఎంత మేర నష్టం వాటిల్లిందని వివరాలు ఈనెల 18వ తేదీ వరకు సేకరిస్తారని వారు తెలిపారు.

కార్టూ'నిజం'



బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వనసమారాధన

ప్రజాశక్తి-రామచంద్రపురం

కార్తీక మాసం ముగింపు సందర్భంగా రామచంద్రపురం పట్టణంలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం కార్తీక వన సమారాధన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సుమారు 200 మంది న్యాయవాదులు హాజరయ్యారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి మురళీమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ముఖ్యఅతిథిగా సివిల్ జడ్జి నాగేశ్వర నాయక్ హాజరయ్యారు. కార్యక్రమంలో కార్యదర్శి వాడ్రేవు సాయి ప్రసాద్, చిన్నం వీరెడ్డి, అ ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తిని పే రామకష్ణ, జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, వైసిపి న్యాయ్య విభాగం నాయకులు మాగాపు అమ్మిరాజు, గాదంశెట్టి శ్రీధర్, న్యాయవాదులు అల్లం గని రాజు, పిల్ల పద్మి, కాలకురచ సత్యనారాయణ, పి. సత్యవాణి, జే ఎస్ ఎస్ చక్రవర్తి, శర్మ, పలివెల సత్యనారాయణ, బినయ్ బాబు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులు తదితరులు

డిమాండ్లు పరిష్కరించాలని తపాలా ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-రామచంద్రపురం

దేశవ్యాప్త నిరవదిక సమ్మెలో భాగంగా రామచంద్రపురం బ్రాంచ్ పరిధిలోని గ్రామీణ తపాలా ఉద్యోగులంతా మంగళవారం సమ్మెలో పాల్గొన్నారు. 8 గంటలు పని విధానం ఉండాలని 12 ,24, 36 సర్వీస్ కల ఉద్యోగులకు అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్సును 5 లక్షలకు పెంచాలని, మెడికల్ సౌకర్యం కల్పించాలని 180 రోజుల సెలవులను నగదుగా మార్చుకునే సౌకర్యం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట ఉద్యోగులంతా నినాదాలు చేశారు. ధర్నా శిబిరాన్ని పట్టణ ఎఐటియుసి అధ్యక్షులు ఉండవల్లి గోపాలరావు, సిపిఐ కార్మిక నాయకులు పెద్దిరెడ్డి రాము ప్రారంభించారు. గోపాలరావు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మెకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని ఉద్యోగులన్యాయమైన కోర్కెలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు పెద్దిరెడ్డి రాము, ఉద్యోగ సంఘాల అధ్యక్ష కార్యదర్శ కోశాధికారులు వై.స్పర్జన్ రాజు, ఎస్ వి విస్వేశ్వరరావు, వై కామేశ్వరి, జి రామకృష్ణ, వి వీరయ్య చౌదరి, జి.రామకష్ణ చౌదరి పి.గణేష్ కుమార్ ప్రసంగించారు. సమ్మె విజయవంతం అవడం పట్ల ఉద్యోగ సంఘాల నాయ కులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వై స్పర్జన్ రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ రేపటినుండి ప్రతి గ్రామం పర్యటిస్తామని సమ్మె మరింత ఉధృతం చేయడానికి పట్నంలోని కార్మికులను కార్మిక సంఘాల నాయకులను కలుస్తామని తెలిపారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో అరటికాయల వ్యాపారి మృతి

ప్రజాశక్తి-పిఠాపురం

మండలంలోని కందరాడ గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అరటికాయల వ్యాపారి మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...సామర్లకోట నుంచి పిఠాపురం వైపు వస్తున్న ఆటోను వెనక నుంచి వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టింది. దీంతో ప్రమాదానికి గురియైన ఆటో మోటార్ సైకిలును ఢీకొట్టింది. ఆ మోటార్ బైక్ సైకిల్‌పై వెళ్తున్న అరటి పళ్ళ వ్యాపారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కొత్త కందరాడ గ్రామానికి చెందిన ఆర్జున్ రావు, వివర గ్రామానికి చెందిన ఎస్ అంజయ్య, పి వేమవరం గ్రామం చెందిన ఇద్దరు పశువులరావు మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. దాంతో వారిని స్థానికులు తరలించారు. తీవ్రంగా గాయపడిన వి.అర్జునరావు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. పిఠాపురం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మిత్రుడే హంతకుడు

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని జగ్గయ్యచెరువు కాలనీలో ఎస్.లక్ష్మణరావు అలియాస్ రాంబాబు అనే వ్యక్తి మృతి కేసును పిఠాపురం పోలీసులు చేదించారు. సెల్‌ఫోన్ కాల్ డేటా ఆధారంగా అతని మిత్రుడే హంతకుడని తెలిపారు. ఈ మేరకు పోలీసులు మంగళవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల ఒకటో తేదీన ఎస్.లక్ష్మణరావు అలియాస్ రాంబాబు స్థానిక జగ్గయ్య చెరువు మెయిన్ రోడ్ వద్ద గల సాయిబాబా గుడి వద్ద తన నివాసంలో నుదిటి మీద, తల వెనుక బలమైన ఆయుధంతో కొట్టిన గాయాలతో మృతి చెందాడు. మృతుడు అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. చనిపోయిన వ్యక్తి యొక్క సెల్ ఫోన్, మోటార్ సైకిలు కనిపించకపోవడంతో ఆ కోణంలో పోలీసులు దర్యాప్తు చేశారు. చనిపోయిన వ్యక్తి కాల్ డిటైల్స్ ద్వారా మంగళవారం ముద్దాయి సాయిని భీమ్‌నగర్ జంక్షన్ వద్ద పిఠాపురం సిఐ జి.శ్రీనివాసు అరెస్టు చేశారు. ముద్దాయి వి.సాయి మృతి చెందిన రాంబాబు ఇద్దరు కలిసి సుమారు 3 సంవత్సరాల క్రితం జగ్గయ్య చెరువు వద్ద పెట్టిన షాప్‌ను మూసివేశారు. అయితే ఆ షాప్‌లో వస్తువులను హత్యకు గురియైన రాంబాబు తీసుకుపోయాడు. అలాగే భర్త చనిపోయి సాయి దగ్గర ఉంటున్న తన చెల్లి పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తున్నాడనే కసితో రాంబాబును సుత్తితో కొట్టి, చాకుతో పీక కోసి హత్య చేసిన అనంతరం సెల్‌ఫోన్‌తోపాటు, మోటార్ సైకిల్‌ను ఎత్తికుపోయినట్లు గుర్తించి సాయిని అరెస్టు చేశారు.

మండల పరిషత్‌లో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్ల మండల పరిషత్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. గతంలో ఇక్కడ ఎంపిడిఒగా పని చేసిన కె.వాణి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ప్రసాద్‌పై వచ్చిన ఫిర్యాదులపై తనిఖీలు నిర్వహించి పలు రికార్డులను పరిశీలించారు. 2019 సార్వత్రిక ఎన్నికల వరకు ఇక్కడ పని చేసిన వాణి మండల పరిషత్ జనరల్ ఫండ్స్‌లో అవకతవకలకు పాల్పడ్డారని పెనుగొండ గ్రామానికి చెందిన నల్లి రాజేష్ గతంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో విజిలెన్స్ డిఎస్‌పి ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో పలువురు విజిలెన్స్ అధికారులు మండల పరిషత్ కార్యాలయానికి చేరుకొని రికార్డులను క్షుణంగా పరిశీలించారు. నిధుల స్వాహా చేశారని అభియోగం ఎదుర్కొంటున్న అధికారి వాణి విచారణకు గైర్హాజర్ కావడంతో విజిలెన్స్ అధికారులు మండల పరిషత్ కార్యాలయంలో అందుబాటులో ఉన్న రికార్డులను, బ్యాంక్ అకౌంట్‌లను పరిశీలించారు. ఈ విషయంపై మీడియాతో మాట్లాడటానికి విజిలెన్స్ అధికారులు నిరాకరించారు. విచారణ పూర్తయిన తర్వాత విజిలెన్స్ ఉన్నతాధికారులు పూర్తి వివరాలు వెల్లడిస్తారని వారు తెలిపారు. గతంలో ఓసారి ఇదే తరహా తనిఖీలు నిర్వహించిన సమయంలో సంబంధిత ఎంపిడిఒ గైర్హాజరయ్యారు.

బైకు లారీ ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-చాగల్లు

బైకు లారీ ఢీకొని ఇద్దరు వ్యక్తులకు గాయాయ్యాయి. స్థానికులు తెలిపిన ప్రకారం పంగిడి నుంచి బైకుపై చాగల్లు వస్తున్న ఇద్దరు వ్యక్తులను లారీ ఢీ కొట్టింది. ఇద్దరు వ్యక్తులకు గాయాలు కావడం స్థానికులు 108 ద్వారా రాజమండ్రి ప్రభుత్వాసుపత్రి తరలించారు. కొవ్వూరు మండల శివారున త్రివేణి గ్లాస్‌లో వీరు పనిచేస్తూ చాగల్లు భోజనానికి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. గాయాలైన గుత్తుల విజయ రాజు అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం, పులిదిండి వరప్రసాద్ అయినవిల్లి మండలం ముక్కామల గ్రామానికి చెందిన వారుగా తెలిసిది.

విద్యుత్ వైర్లు తగిలి మహిళ మృతి

ప్రజాశక్తి-మండపేట

విద్యుత్ వైర్లు తగిలి మహిళ మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలోని తాపేశ్వరం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామంలోని బుల్లబ్బాయి నగర్ కు చెందిన త్రిశూల దేవి (28) రోజువారి కార్యక్రమంలో భాగంగా మేడపైకి దుస్తులు ఆరవేసెందుకు వెళ్ళింది. దుస్తులు ఆరేస్తున్న నేపథ్యంలో విద్యుత్ వైర్లు తగలడంతో విద్యుత్ షాక్ తో అక్కడ అక్కడే పడిపోయి మృతి చెందింది. పట్టణ ప్రభుత్వ ఆసుపత్రికి ఆమె మృదేహాన్ని తరలించారు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలుండగా ఇటీవల కాలంలో భర్త చనిపోయాడు.

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి -మండపేట

మండలంలోని కేశవరం గ్రామంలోని ఒక ఇంట్లో నిలువ ఉంచిన 3.5 టన్నుల పిడిఎస్ బియ్యాన్ని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. వారికి అందిన సమాచారం మేరకు తనిఖీలు చేపట్టి 70 మూటల బియ్యంతోపాటు ఒక ఎలక్ట్రానిక్ కాటాను స్వాధీనం చేసుకున్నారు. వీటివిలువ రూ.1,45,080 వుంటుందని అక్రమంగా బియ్యం నిల్వ చేసిన కసిశెట్టి ఈశ్వరరావుపై కేసు నమోదు చేసినట్లు ఎంఎస్‌ఒ ఒ.సుబ్బరాజు తెలిపారు.

క్రీడా ప్రతిభను పెంపొందించేందుకే 'ఆడుదాం ఆంధ్రా'

ప్రజాశక్తి-రామచంద్రపురం

పదిహేను సంవత్సరాలు నిండిన యువతలో క్రీడా ప్రతిభను పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని రూపొందించిందని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించిన కిట్లను ఆయన పంపిణీచేశారు. రామచంద్రపురం మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్ర క్రీడ పరికరాలు పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం ఉద్దేశించి ఎంపిపి అంబటి భవాని మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రతి క్రీడాకారుడు, విద్యార్థులు ఆసక్తి గల ఉన్న ప్రతి యువతి, యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సంబంధిత క్రీడల పట్ల ఆసక్తి ఉన్నవారు సచివాలయాల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వాలంటీర్లు సచివాలయాల ద్వారా గుర్తించిన క్రీడాకారులకు ప్రభుత్వం మంజూరు చేసిన కిట్లను పంపిణీ చేస్తామనితెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు అంబటి భవాని, వైస్ ఎంపిపి నరాల రాజ్యలక్ష్మి, ఇఒపిఆర్‌డి సెలట్ రాజు, ఎంపిటిసి సభ్యులు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయం సిబ్బంది, వార్డు సభ్యులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

సమర్థవంతంగా క్రీడాకారుల నమోదు చేపట్టాలి

అమలాపురం ఈనెల 15వ తేదీ నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా క్రీడ పోటీలకు సమర్థవంతంగా క్రీడాకారుల నమోదును చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. నుపూర్ అజయ్ ఎంపిడిఒలను, సచివాలయ సిబ్బందిని మంగళవారం ఒక ప్రకటనలో ఆదేశించారు. క్రీడాకారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించి క్రీడలపట్ల ఆసక్తి గల యువతీ యువకులు పాల్గొనే విధంగా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం జరుగు తున్న రిజిస్ట్రేషన్ల ప్రక్రియను ప్రేయర్ బండాల నమోదును పటిష్టంగా చేపట్టాలన్నారు. క్రీడాంశాల నిర్వహణకై ఆట స్థలాలు సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న క్రీడా కిట్లను సర్ఫరా చేస్తూ ఎకనాలెడ్జ్‌మెంట్ చేయాలని ఆదేశించారు. క్రికెట్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ క్రీడాంశాలు పోటీని సమర్థవంతంగా చేపట్టాలన్నారు. ఐదు క్రీడాంశాల్లో ప్రతిభ ఉన్న క్రీడాకారుల జట్లను ఎంపిక చేయాలన్నారు. ఆన్లైన్ ప్రక్రియ చురుకుగా నిర్వహించి అర్హులందరికీ అవకాశం కల్పించాలన్నారు. ఆరోగ్యకర వాతావరణంలో ఈ క్రీడా పోటీలు వాడవాడలా ఆటల పండుగగా చక్కటి ప్రణాళిక సమన్వయంతో నిర్వహించేందుకు సన్నద్ధం కావాలన్నారు. ఆడుదాం ఆంధ్ర, క్రీడా పోటీలను రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 15 నుండి 5 క్రీడ అంశాలలో ఐదు స్థాయిలలో నిర్వహించనున్నారు. ఈ ఈవెంట్ గ్రామస్థాయి నుండి క్రీడ ప్రతిభను చాటుకునేందుకు మరియు శారీరక దారుఢ్యాన్ని ప్రోత్సహిస్తుందని, ఆరోగ్య అవగా హనకు ఉపకరిస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, సచివాలయం ఉద్యోగులు మరియు వాలంటీర్లు అందరూ ఆడుదం ఆంధ్రా టోర్న మెంట్లో పాల్గొనేందుకు అర్హులు కారని ఒక క్రీడాకారుడు గరిష్టంగా రెండు విభాగాల్లో మాత్రమే పాల్గొనవచ్చునని, ఈ ఈవెంట్లు పురుషులు మహిళలకు వేర్వేరుగా నిర్వహించబడతాయన్నారు.

రామచంద్రపురంలో కిట్లు పంపిణీచేస్తున్న మంత్రి వేణు

యానాం వార్తలు

యానాం క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి - యానాం

ఈ నెల 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు విజయవాడలో నిర్వహించనున్న 67వ నేషనల్ స్కూల్ గేమ్స్ బ్యాడ్మింటన్ పోటీలకు యానాం క్రీడాకారులు ఎంపికైనట్లు రాజీవ్ గాంధీ ఇంగ్లీష్ మీడియం వ్యాయామ ఉపాధ్యాయులు ఇండుగుల వెంకట కృష్ణ మోహన్ మంగళవారం తెలిపారు. టీం మేనేజర్‌గా కృష్ణమోహన్ వ్యవహరించనున్నారు. బ్యాడ్మింటన్ అండర్ 19 బాయ్స్, గర్ల్స్ విభాగంలో భయ్యాల కిరణ్, మణికంఠ, ముఖేష్ కుమార్ ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను విద్యాశాఖ అధికారి వంపన లక్ష్మణ ప్రవీణ్, ఎడిపిసి కమిడి ప్రభాకర్‌రావు అభినందించారు.

14న నీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యానాం

స్థానిక కనకాలపేట వాటర్ వర్క్స్ లో నిర్వహణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఈనెల 14న సాయంత్రం పూట కనకాల పేట, ఫిషర్మెన్ పేట, ఆదిఆంధ్ర పేట, అయ్యన్ నగర్, దరియాలతిప్ప, జీఎం నగర్, పెద్దిరెడ్డి గార్డెన్స్, కోన గార్డెన్స్, బైపాస్ రోడ్డు ఏరియాలలో మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ప్రజా పనుల శాఖ అసిస్టెంట్ ఇంజనీరు కాళ్ళ నాగరాజు మంగళవారం ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు నీటిని ముందుగానే నిల్వ చేసుకోవాలని కోరారు. నీటిని వృధా చేయరాదని సూచించారు.

పేదలకు అండగా జగనన్న ప్రభుత్వం

ప్రజాశక్తి-అయినవిల్లి

సంక్షేమ పథకాలు అమలు పారదర్శకంగా అందిస్తూ జగనన్న ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందని పి.గన్నవరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. మంగళవారం అయినవిల్లి మండలంలోని సిరిపల్లిలో మండల వైసిపి అధ్యక్షులు కుడిపూడి విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన జగనన్న ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎంఎల్‌ఎ చిట్టిబాబు పాల్గొన్నారు. ఎంఎల్‌ఎ మాట్లాడుతూ నాలుగున్నరేళ్లుగా సిఎం జగన్ పార్టీలకు అతీతంగా అనేక సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్నారన్నారు. అంతే కాకుండా గ్రామాల్లో రూ.కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాలు అందించిన ఘనత సిఎం జగన్‌కు దక్కుతుంద న్నారు అనంతరం గ్రామంలో సంక్షేమ పథకాలు డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించి డోర్‌టు డోర్ క్యాంపేయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు గురించి వివరించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, సర్పంచులు కుడుపూడి శాంతవతి, కాశి సత్యనారాయణ, గుమ్మడి ప్రసాద్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అయినవిల్లి మండలం సిరిపల్లిలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు

దెబ్బతిన్న పంటల పరిశీలన

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట మండలం పలివెల, అవిడి గ్రామాల్లో మిచౌంగ్ తుపాను ప్రభావిత ప్రాంతాలలో దెబ్బతిన్న పంట నష్టాలను టిడిపి నిజనిర్ధారణ కమిటీ సభ్యులు మంగళవారం పరిశీలించారు. కమిటీ సభ్యులు రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్మెంట్ గుడా మాజీ ఛైర్మన్ గన్ని కష్ణ, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు లతో కలిసి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జ బండారు సత్యానందరావు, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకష్ణ పంటలు దెబతిన్న ప్రాంతాల్లో ఈపర్యటించారు. ఈసందర్భంగా టీడీపీ నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు తుపాను వల్ల దెబ్బతిన్న రైతులు వద్దకు వెళ్లి వారియొక్క కష్టాలను అడిగి తెలుసుకున్నారు తడిచిన ధాన్యంతో వారు పడుతున్న ఇబ్బందులను చూసి నివేదిక తయారుచేసి పార్టీ దష్టికి, ఎటు వైసిపి ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి రైతులు న్యాయం జరిగేలా తమ వంతు కషి చేస్తామన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తుపాను వచ్చి ఇని రోజులైనా ఇంతవరకు రైతులను ఏమాత్రం ఆదుకోలేని అసమర్ధ ప్రభుత్వం పాలన చేస్తోందని విమర్శించారు. అనంతరం కొత్తపేట బండారు బులిసత్యం చంద్రావతి కాపు కల్యాణమండపం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పంట నష్ట జాభితాలను మీడియాకు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలుచేసిన సంక్షేమ పథకాలను రాష్ట్ర నాయకులు కోరుకొండ సత్యనారాయణ, ఎంపిపి మోర్తరాణి మిరియం జ్యోతి, జెడ్‌పిటిసి సభ్యులు. ముదునూరి.సతీష్ రాజు ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయమని అన్నారు. మండలంలోని తిళ్లకుప్ప,ఎదుర్లంక సచివాలయం వద్ద ఏపి కి జగన్ ఎందుకు కావాలి పల్లెకు పోదాం రా కార్యక్రమం మంగళవారం వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు ముదునూరి సురేంద్ర వర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. వైసిపి మండల కన్వీనర్ పిన్నమరాజు వెంకట పతిరాజు మాట్లాడుతూ అర్హులైన తిళ్లకుప్పలో అర్హులైన వారికి పార్టీలకు అతీతంగా డిపిటి ద్వారా రూ.25.14 కోట్లు, అర్హులైన ఎదుర్లంక ప్రజలకు డిపిటి ద్వారా రూ.18.44 కోట్లు ఇవ్వటం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను ముఖ్యమంత్రిని చేయా లని కోరారు. ముందుగా మా నమ్మకం నువ్వే జగన్ జెండాను ఆవిష్క రించారు. అనం తరం డిజిటల్ సంక్షేమ పథకాలు బోర్డు ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడియం తమ్మయ్య, కొమరగిరి సొసైటీ ఛైర్‌పర్సన్ ఏలూరి ఆదినారాయణ, సర్పంచ్ మోర్త రాఘవులు, రేవు సత్యనారాయణ, మీసాల అంజి, దుక్కుపాటి శశికళ, చెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



తిళ్లకుప్ప సచివాలయంలో డిజిటల్ బోర్డు ఆవిష్కరిస్తున్న సర్పంచ్ తమ్మయ్య

పాల్గొన్న ఎంఎల్‌ఎ వేగుళ్ల తదితరులు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-మండపేట

స్థానిక హెడ్ పోస్టాఫీస్ సమీపంలో డాక్టర్ డేనియల్ పాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా పాస్టర్ ఫెలోషిప్ క్రిస్మస్ వేడుకల్లో ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ క్రీస్తు బోధనలు ఆచరణీయమన్నారు. ప్రపంచం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకునే గొప్ప క్రిస్మస్ అని కొనియాడారు. అనంతరం పెంతెకోస్తు క్రైస్తవ మహాసభలు పోస్టరు ఆవిష్కరించారు.

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P. 149/2020 in O.S. 57/2006
Between :
1) Mummidi Satyanarayana
2) Gurrala Nagendra Prasad
...Decree Holders
and
1) Nidadavolu Sambaraju (Died)
2) Nidadavolu Venkata Raju, S/o. (Late) Sambaraju, Chintavari Street, Perrajupeta, Kakinada.
3) Nidadavolu Suryanarayana Raju, S/o. (Late) Sambaraju, Green Gardens, Marripalem, Visakhapatnam.
4) Nidadavolu Rajasekhar, S/o. (Late) Sambaraju, Chintavari Street, Perrajupeta, Kakinada.
...Judgement Debtors
పై నెంబరు డిక్రీ అమలు దావాలో మీకు కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ మీరు తీసుకునియుండలేదు. కావున మీ హాజరు నిమిత్తం కోర్టువారు **ది. 24-01-2024వ తేదీ** నాటికి వాయిదా వేసియున్నారు. ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరయ్యి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవచ్చును. లేని ఎడల ఏమీ లేవని మీ పరోక్షమున తీర్మానించెదరు.
అద్దేపల్లి మురళీధర్
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్
కాకినాడ. ప్రతాప్ నగర్, కాకినాడ.
ది.11-12-2023 సెల్: 9849170270

అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని కేశవరం గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో మచ్చ వెంకట్రావు, వీరన్నలకు చెందిన తాటాకిల్లు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో దుస్తులు, వంటసామగ్రి దగ్ధమయ్యాయి. వంటచేస్తుండగా రెగ్యులేటర్ నుండి ఒక్కసారిగా మంటలు చెలరేగి తాటాకుచూరు అంటుకుని తాటాకిల్లు దగ్ధమైం దని రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.25 వేల వరకు నష్టం వుంటుందని అధికారులు అంచనా. ఎంపిపి వుండమట్ల వాసు, వైసిపి నాయకులు కొప్పిరెడ్డి ప్రసాద్, బి.రామారావులు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రభుత్వం ద్వారా అన్ని విధాల బాధ్యత కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిపి తదితరులు

ద్వారపూడిలో 8వ రోజు 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ద్వారపూడి గ్రామంలో 8వ రోజు ' బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ' కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు జనసేన, టిడిపి శ్రేణులతో కలసి ఇంటింటికీ పర్యటించారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన సాగిస్తోందన్నారు. వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజలు ఎంతో విసిగి పోయారన్నారు. కార్యక్రమంలో జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి, జనసేన శ్రేణులు

బహిరంగ ప్రకటన
యిందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా, **నాళం లక్ష్మణరావు,** S/o. అప్పారావు, సీతానగరం, తూ॥గో॥జిల్లా అను నేను ఈ దిగువ షెడ్యూల్ దాఖల ఖాళీ నివేశన స్థలాన్ని దాని ఓనర్ అయిన శ్రీ కనుమూరి లోకేష్ గుప్తా, S/o. గంగరాజు గారి, ద్వారా కొనుగోలు చేయుటకు ఈ ప్రకటన జారీ చేయడమైనది. జనరల్ ప్రజానీకం ఎవరికీ ఏవిధమైన టైటిల్, క్లైయిమ్స్, ఇంటరెస్ట్, అబ్జెక్షన్స్ వగైరా యున్నచో సరైన పత్రములు/ ఆధారములతో క్రింది అడ్రసుకు ఈ ప్రకటన వెలువడిన 5 రోజులు లోపున తెలియజేయగలరు. అట్లు కాని టైటిల్, క్లైయిమ్, ఇంటరెస్ట్, అబ్జెక్షన్స్ వగైరా స్వీకరింపబడవు మరియు ఈ క్రయంకు చెల్లవు.
__క్రియాస్తి షెడ్యూల్:__ తూ॥గో॥జిల్లా, సీతానగరం మండలం, సీతానగరం సబు రి.లో చేరిన రఘుదేవపురం గ్రామం తాలూకు R.S. No. 2/2A, 2/3A, 3/1A పూరా య. 4-80 ట్లులో తూర్పువైపు 124.5 చ॥గ॥లు ఖాళీ స్థలంకు హద్దులు, కొలతలు.
తూర్పు: 25 అడుగుల వెడల్పు రోడ్డు - 42అ,
దక్షిణం: కనుమూరి లోకేష్ గుప్తా గారి మిగతా స్థలం - 27 అ. **పడమర:** కనుమూరి లోకేష్ గుప్తా గారి మిగిలిన స్థలం - 41అ. **ఉత్తరం:** 25 అడుగుల వెడల్పు రోడ్డు - 27అ.
సదరు హద్దుల మధ్యస్తమయిన *124.5 చ॥గ॥లు ఖాళీ స్థలం, ఈజుమెంటు, వగైరా హక్కులతో సర్వం సహా.*
ఇట్లు: నాళం లక్ష్మణరావు
S/o. అప్పారావు, వేలంపేట
సీతానగరం - 533287
సెల్: 9490646441

కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్‌ఐ జ్వాలా సాగర్

యువకులకు ఎస్‌ఐ కౌన్సిలింగ్

'దారితప్పుతున్న విద్యార్థులు' కథనానికి స్పందన

ప్రజాశక్తి-కొత్తపేట

'దారి తప్పుతున్న విద్యార్థుల' పై పోలీసులు స్పందించారు. ఈ మేరకు స్థానిక ఎస్‌ఐ జ్వాలా సాగర్ మంగళవారం తన సిబ్బందితో కలిసి గస్తీ నిర్వహించారు. కొందరు యువకులు వారి కంట పడటంతో మొదటి హెచ్చరి కగా వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. బహిరంగ ప్రదేశాల్లో మైనర్లు మద్యపానం, ధూమపానం సేవించినట్లు గుర్తిస్తే ఉపేక్షించేది లేదని ఎస్‌ఐ హెచ్చరించారు. దీనికి స్థానిక విద్యాసంస్థలు, యువత తల్లిదండ్రులు వారి వారి ఆధ్వర్యంలో చెడు వ్యసనాలపై అవగాహన కల్పించాలని కోరారు. అలాగే తల్లి దండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.

ఘనంగా ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల గ్రంథాలయం విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డోలా సంజయ్.ఎస్ చేతుల మీదుగా అందచేశారు.

చలికాలంలో అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

చలికాలంలో ఉష్ణోగ్రతలో మార్పుల కారణంగా అనారోగ్య సమస్యలు తలెత్తె అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ప్రాణిక్ హీలింగ్ వైద్యురాలు ఎం.వరలక్ష్మి అన్నారు. రమణయ్యపేట ఎన్‌టిఆర్ నగర్లో వరలక్ష్మి సౌజన్యంతో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చలికాలంలో ఆస్తమా సమస్యలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ కాలంలో పచ్చదనాన్ని ఇచ్చే ఉన్ని దుస్తులు ధరించాలని అన్నారు. చలిలో తిరగరాదని, రాత్రివేళ తేలికపాటి ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ఆధ్యాత్మికవేత్త రవిశంకర్ పట్నాయక్ మాట్లాడుతూ కాలానికి అనుగుణంగా వేసవికాలంలో పాదరక్షలు, వర్షాకాలంలో గొడుగులు, శీతాకాలంలో దుప్పట్లు సమకూరుస్తున్న నారాయణ సేవ అధ్యక్షురాలైన వరలక్ష్మి సేవా తత్పరత అభినందనీయమని అన్నారు.

కొత్తగా ఓటు నమోదుకు 1471 దరఖాస్తులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో ఓటర్ జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా కొత్తగా ఓటు నమోదుకు 1471 దరఖాస్తులు వచ్చాయని ఇఆర్‌ఒ జె.సీతారామారావు తెలిపారు. మంగళవారం ఆర్‌డిఒ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన, మరణించిన వారికి సంబంధించి 1343 దరఖాస్తులు, మార్పులు, సవరణలకు సంబంధించి 757 దరఖాస్తులు వచ్చాయన్నారు. గత వారంలో వచ్చిన చేర్పులు, తొలగింపులు, క్లైమ్‌లు, దిద్దుబాట్లకు సంబంధించిన దరఖాస్తుల జాబితా, క్రైమ్‌లు ఆన్‌లైన్ చేసి వాటిపై చర్యలు తీసుకోవాలని ఎఇఆర్‌ఒలు, సూపర్‌వైజర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలోజడ్‌పిటిసి గవరసాన సూరిబాబు(వైసిపి), టిడిపి పట్టణ అధ్యక్షులు రంది సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

గుణ్ణం చంద్ర మౌళి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో క్యాన్సర్, సాధారణ వ్యాధుల ఉచిత వైద్య శిబిరం ప్రారంభమైంది. స్థానిక పూర్ణ కళ్యాణ మండపంలో రెండు రోజులపాటు జరిగే ఈ వైద్య శిబిరాన్ని మున్సిపల్ మాజీ ఛైర్మన్, సీనియర్ వైద్యులు డాక్టర్ చండలాడ అనంత పద్మనాభం మంగళవారం ప్రారంభించారు. ట్రస్టు అధినేత గుణ్ణం చంద్ర మౌళి అధ్యక్షత వహించారు. హైదరాబాదుకు చెందిన "గ్రేస్ ఫౌండేషన్" సహకారంతో ఒక్కో వాహనంలో రూ. 7 కోట్లు విలువ చేసే అత్యాధునిక వైద్య పరికరాలతో కూడిన రెండు బస్సులను ఏర్పాటు చేశారు. మహిళలు, పురుషులకు వేర్వేరుగా వైద్య పరీక్షలను చేపట్టారు. అన్నిరకాల క్యాన్సర్ బలహీనతలను పరీక్షలు, స్కానింగ్‌ల ద్వారా గుర్తించి వారికి ఎలాంటి చికిత్సలు అవసరమో రోగులకు అవగాహన కల్పించడంతోపాటు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. కేవలం క్యాన్సర్ వ్యాధికి మాత్రమే గాక సాధారణ వ్యాధులు, ఎముకుల వ్యాధులు, గర్భకోస వ్యాధులకు సంభందించి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన మొదటి రోజు శిబిరంలో 429 మంది ప్రజలు పాల్గొని వైద్య సేవలను పొందారు. ఈ శిబిరంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, ఉభయ తెలుగు రాష్ట్రాల మున్సిపల్ కౌన్సిలర్ ఛాంబర్ మాజీ ఛైర్మన్ డాక్టర్ గోరకపూడి చిన్నయ్య దొర, మాజీ ఎంపి చిట్టూరి రవీంద్ర, సాన సతీష్, పెద్దాపురం, సామర్లకోట మున్సిపల్ వైస్ ఛైర్మన్‌లు తదితరులు పాల్గొన్నారు.

వేలం ప్రకటన
మహారాజశ్రీ కొవ్వూరు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 17/2019
O.S. 172/2018
__DHr/వాది:__ బెజవాడ గోపారావు
__JDr/ ప్రతివాది:__ శ్రీమతి యర్రగొల్ల అంజమ్మ
పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDr/ ప్రతివాది తాలూకు యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **దివి. 19-12-2023వ సం॥ తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10.30 ని॥లకు** వేలం వేయుదురు. కాబట్టి ఆసక్తి వున్నవారు వేలంలో పాల్గొనవచ్చును.
__వేలపు షెడ్యూలు:__ తూ॥గో॥జిల్లా, అనంతపల్లి సబు రిజిస్ట్రీలో చేరిన దేవరపల్లి మండలం, యాదవోలు గ్రామ రెవెన్యూలో చేరిన JDr తాలూకు ఆర్.ఎస్. నెం. 242/2లో పూరా య. 7-27 ట్లలో పడమర వైపు య. 3-00 ట్లు జిరాయితీ భూమికి హద్దులు.
తూర్పు: యర్రగొల్ల పిచ్చయ్య భూమి.
దక్షిణం: ముమ్మడి వరలక్ష్మి వగైరా భూమి.
పడమర: బెజవాడ అనంతలక్ష్మి భూమి.
ఉత్తరం: ముమ్మడి ధర్మరాజు వగైరాల భూమి.
యీ హద్దుల మధ్య య. 3-00 ట్లు భూమి యావత్తు యీజుమెంటు హక్కులతో సహా వేలం వేయబడును.
__*DHr వాల్యూ: రూ. 3,00,000/-*__
__*అమీనా వాల్యూ: రూ. 6,00,000/-*__
__*వేలం తేదీ: 19-12-2023*__
ఎస్.బి.క్రాంతిధర్
కొవ్వూరు అడ్వకేట్, కొవ్వూరు
09-12-23 సెల్: 9573734969

గురుకుల పాఠశాల విద్యార్థులకు అస్వస్థత

ఏరియా ఆసుపత్రిలో చికిత్స

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం మండలం సమనస బిసి గురుకుల పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు మంగళవారం అస్వస్థత గురయ్యారు. వీరు అమలాపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

వీరిని మంగళవారం రాత్రి జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు జక్కంపూడి కిరణ్, ఎంఎల్‌సి కుడుపూడి సూర్యనారాయణ రావు, టిడిపి నాయకుడు వలవల శివరావు, జనసేన పార్టీ నాయకులు కొప్పుల మానస పరామర్శించారు. విద్యార్థులకు అందుతున్న వైద్య సేవలను హాస్పటల్ సూపరింటెండెంట్ శంకర్రావునీ అడిగి తెలుసుకున్నారు. బయట వారు అందించిన ఆహారం వల్ల పిల్లలు కొద్దిపాటి అనారోగ్యానికి గురయ్యారని శంకర్రావు తెలిపారు. ఆరుగురు విద్యార్థులు వైద్యం అందుతోందని తెలిపారు. విద్యార్థులకు ఏ విధమైన ఇబ్బంది లేదని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.

విద్యార్థులను పరామర్శిస్తున్న దృశ్యం

పాస్‌పోర్టు పడిపోయినది
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం మండలం, బోడపాటివారిపాలెం గ్రామానికి చెందిన అడ్డాల దుర్గబాబు, తండ్రి: అడ్డాల రామారావు పాస్‌పోర్టు పడిపోయినది. పాస్‌పోర్టు నెం. **N4176627,** ది. 29-11-2023వ తేదీన బోడపాటివారిపాలెం నుండి పి.గన్నవరం సెంటర్‌కు జిరాక్స్ కోసం వెళ్తున్న సమయంలో మార్గమధ్యంలో నా పాస్‌పోర్టు పడిపోయినది. దొరికినవారు ఈక్రింద అడ్రస్‌కు అందజేయగలరు.
అడ్డాల దుర్గబాబు
తండ్రి: అడ్డాల రామారావు
బోడపాటివారిపాలెం, పి.గన్నవరం మండలం
సెల్: 6300810658